నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
ఆదివారం 2 అక్టోబర్ 2025
పేజీలు 11






### హాథీరాంజీ మఠంను

# పాత తరహాలోనే పునర్నిర్మిస్తాం..

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి హాథీరాంజీ మఠంను పూర్వం ఉన్న భవనం లాగా పాత తరహాలోనే పునర్నిర్మిస్తామని, హాథీరాంజీ మఠం నందు బంజారాలకు మొదటి ప్రధాన్యతతో వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాథీరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని స్థానిక తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యలతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ హాథీరాంజీ మఠం కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు మనం ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తూ వారి యొక్క సూచనలు సల హాలను కూడా తీసుకున్నామని అన్నారు. హాథీరాంజీ మఠం మొత్తంగా కూల్చివేస్తారని అపోహాలు నెలకొన్నాయని అలాంటివి అపోహాలు పడవద్దని గాంధీ రోడ్డు వైపున ఉన్నటువంటి భాగం మాత్రమే ధ్వంసం అయిందని, హాథీరాంజీ మఠమును మిగతా 5లో..

- మఠంను మొత్తంగా కూల్చివేస్తారనే అపోహాలు వద్దు
- హాథీరాంజీ మఠం నందు బంజారా భక్తులకు మొదటి ప్రధాన్యతతో వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తాం
- హాథీరాంజీ మఠంపై ఎవరు ఎలాంటి భయాందోళనలు పడనవసరం లేదు
- హాథీరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

### రేపు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక

- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు నన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు,రేపు కలెక్టరేట్ లో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన మిగతా 2లో..



2లో..

## వేధింపులే విద్యార్థిని ఆత్మహత్యకు కారణం

కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహించడంతోనే విద్యార్థిని ఆత్మహత్య

సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆందోళన

విద్యార్థికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కళాశాల యాజమాన్యాన్ని ఆదేశించిన అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడిల్

## జీతాలు వచ్చేనా..

## మా కష్టాలు తీరేనా..

జీతాలు ఇప్పించండి మహాప్రభో.. ఎస్వియూ అధికారులకు ఉద్యోగులు వేడుకోలు

5లో..






# త్యాగమే సేవకు మూలం

### పోలీస్ అమరవీరుల త్యాగాలు మన దేశ గర్వకారణం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక, క్రీడా, వ్యాసరచన, వాదప్రతివాద (డిబేట్) పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, పోలీసు సిబ్బంది పిల్లలు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రశంసించి, ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం పోలీసు గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా శనివారం జరిగింది. జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలను అభినందించారు. మొత్తం 18 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు, పోలీసు క్రీడా విజేతలు, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహుమతులు జిల్లా ఎస్పీ స్వయంగా ప్రదానం చేశారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ "సమాజంలో పోలీసు శాఖకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో ముందువరసలో ఉండి ప్రజల భద్రత కోసం పోలీసులు మిగతా 2లో..

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలి

**- వైసీపీ మహిళా విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు కాటూరు రామతులసి**

**-కాటూరు రామతులసి ఆధ్వర్యంలో వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ**



**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** కోటీ సంతకాలతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను అడుకుందామని వైసీపీ మహిళా విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు కాటూరు రామతులసి అన్నారు. శనివారం మండలం లోని మన్నూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయడం వలన వైద్య విద్య భారంగా మారి పేదల పిల్లలు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయడం వలన వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. రాజ కీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్ను తున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభు త్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెన్నూరు మస్తాన్, కాటూరు ప్రసాద్ రెడ్డి, మల్లు సుకుమార్ రెడ్డి, మల్లు సురేఖ, బాలిశెట్టి చరణ్, పునబాక సుధీర్ రెడ్డి, కాటూరు రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 5న నాయీ బ్రాహ్మణుల.."జన చైతన్య యాత్ర"

**-ఆవుల బుజ్జి బాబు**

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణ కులవృత్తిని దోచుకుంటున్న కార్పొరేట్ సంస్థలను తరిమికొట్టి, తమకు పేటెంట్ హక్కు కల్పించాలని కోరుతూ ఈనెల 5వ తేదీ బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుండి ఉదయం 7 గంటలకు తిరుపతి నుండి మంగళగిరి వరకు నాయీ బ్రాహ్మణుల జనచైతన్య యాత్ర పేరుతో సైకిల్ యాత్ర నిర్వహించనున్నామని నా ఈ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు తెలిపారు. తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాల నాయి బ్రాహ్మణుల సోదరులందరూ ఈ సైకిల్ యాత్రలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడుకి గాయాలు



**బాలాయపల్లి, మేజర్ న్యూస్:** వీధి కుక్కల దాడిలో రెండేళ్ల బాలుడు గాయాలపాలైన ఘటన మండలం లోని కయ్యూరు గ్రామం లో శనివారం చోటు చేసుకుంది. గ్రామా నికి చెందిన సుమన్, పుష్ప ల కుమా రుడు నరసింహ ఇంటి ముంగిట వీధిలో ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో బాలుడికి తలపై, బుగ్గ పై గాయాలయ్యాయి. ఉన్నతాధి కారులు స్పందించి కుక్కల బెడధను తగ్గించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బంగారు కుటుంబాల పటిష్టతకు కార్యాచరణ రూపొందించండి



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దత్తత తీసుకున్న కుటుంబాల పటిష్టతకు కార్యాచరణ రూపొందించాలని జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. పి4 కార్యక్రమం పై శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి, సెక్రటరీ శ్యాంబాబు, ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దత్తత తీసుకున్న 2వేల కుటుంబాల యొక్క పటిష్టత కు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై కార్యాచరణ రూపొందించాలని ఐ ఎం ఏ, నగరపాలక సంస్థ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్యాపరమైన అన్ని సహాయక చర్యలకు తాము ముందుంటామని ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

## టెట్‌పై రివ్యూ పిటిషన్ హామీ పట్ల పిఆర్‌టియు హర్షం

**యాదమరి, మేజర్ న్యూస్:** టెట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రివ్యూ పిటిషన్ వేస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ ఇవ్వడం పట్ల యావత్తు ఉపాధ్యాయ లోకం హర్షాన్ని వ్యక్తం చేస్తుందని పి.ఆర్.టి.యు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, పి.ఆర్.టి.యు.జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ జె.హిమబిందు, ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొంతకాలంగా ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు కూడా టెట్ వ్రాయాలనే సుప్రీంకోర్టు తీర్పు పట్ల లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారని, ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుండి ఇలాంటి హామీ రావడం నిజంగా అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు శివప్రసాద్,సురేష్,రెడ్డి, భాస్కర్ రెడ్డి, షకీల్,హరికృష్ణ,ఆనందపిళ్లై, అహ్మద్,సి.రమేష్,విశ్వనాధ్,మోహన్ కుమార్, ఫాతీమా ఉన్నిషా,లత రమణి,సుశీల,వెంకటరమణ, రేఖారాణి,భార్గవి తదితరులు పాల్గోన్నారు.

## రేపు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీకాళహస్తి కమిషనర్‌కు ఎంజీఎం డైరెక్టర్ సత్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ భవాని ప్రసాద్ ని ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భవానీ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా ఎంజి ఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ కలిశారు. కుటుంబంతో 1995 సంవత్సరం నుంచి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో వారి చిన్నాన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా శివాజీ మూడు పర్యాయాలు పనిచేశారు. శ్రీకాళహస్తి మాజీ మంత్రి గోపాల కృష్ణారెడ్డి మాటే శాసనంగా స్కిట్ కాలేజీ ఏర్పాటుకు 50 లక్షలు రూపాయలు డిపాజిట్ చేయమని చెప్పిన వెంటనే డిపాజిట్ చేసి ఆ కాలేజీ ఏర్పాటుకు అప్పుడు ఈవో శివాజీ తోడ్పడ్డారు. ఆయన గోపాలకృష్ణారెడ్డికి ఎంతో ఇష్టమైన ఆఫీసర్‌గా పనిచేశారు. వారి అన్న కుమారుడు డాక్టర్ భవాని ప్రసాద్ శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా రావడం సంతోషంగా ఉందని శ్రీకాళహస్తి అభివృద్ధికి కేంద్ర బిందువుగా కావాలని ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ కోరారు.

## స్వతంత్ర సమరయోధుడు బిర్సా జన్మదినం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి బాబు జగజ్జీవన్ రావు గిరిజన భవనంలో జరిగిన స్వాతంత్ర సమరయోధుడు బీర్సా ముండా 150 వజయంతి నవంబర్ 1 తేదీ నుండి 15 వ తేదీ వరకు జరుగు జయంతి ఉత్సవాలు శుభ సందర్భంగా తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు. యం.సుబ్బయ్యకి సన్మానం చేయడం జరిగింది. ఈ సభకు గిరిజన నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## హుండీ చోరీ కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

**17వేల రూపాయలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెండ్లూరుపాడు గ్రామంలో ఇటీవల వెంకటేశ్వర స్వామి ఆలయం లో గేటు తాళాలు పగలకొట్టి ఆలయంలో ఉన్న హుండీను దొంగిలించుకుని వెళ్లిన దుండగులను తడ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాలు మేరకు సూళ్లూరుపేట మండలం వట్రపాలెం గ్రామానికి చెందిన దిలీప్ (24) ఆనంద్ (23) అనే ఇద్దరు ముద్దాయిలు ఆలయంలో హుండీని దొంగలించుకుని వెళ్లి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరినీ గుర్తించి అదుపులోకి తీసుకున్నామని వారి వద్ద 17 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ముద్దాయిలకు మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు తడ ఎస్ఐ కే కొండపనాయుడు తెలిపారు.

## త్యాగమే సేవకు మూలం

మొదటిపేజీ తరువాయి

నిరంతరం కృషి చేస్తున్నారు. పోలీసు శాఖ సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నాము," అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో యువత మరియు పోలీసు సిబ్బంది దేశ భక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా దేశ ఐకమత్యం, సేవాభావం, క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం," అని అన్నారు. ఎస్పీ మరింతగా పేర్కొంటూ "దేశ రక్షణ, అంతర్గత భద్రతలో ప్రాణాలను అర్పించిన పోలీస్ సిబ్బందిని స్మరించేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న 'పోలీస్ అమరవీరుల దినోత్సవం'ను నిర్వహిస్తాం. అక్టోబర్ 21 నుండి 31 వరకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వరకు అమరవీరుల స్మారక వారోత్సవాలు నిర్వహించి, ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించడం మా గౌరవం," అన్నారు "దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు మనందరికీ స్ఫూర్తి. ఆ త్యాగాలను గుర్తు చేసుకోవడం మన సమాజపు బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగభూషణరావు (నేర విభాగం) డిఎస్పీలు శ్రీలత (మహిళ పోలీస్ స్టేషన్) శ్యాంసుందర్ (క్రైమ్)ఆర్ఐ హరికృష్ణ (వెల్ఫేర్)పోలీస్ అసోసియేషన్ సోము, శంకర్ రెడ్డి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వేధింపులే విద్యార్థిని ఆత్మహత్యకు కారణం




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుల వేధింపులు, యాజమాన్యం ఒత్తిడి కారణంగానే ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న జీడీ నెల్లూరు మండలం స్వామి రెడ్డి పల్లి కి చెందిన నందిని రెడ్డి ఆత్మహత్యకు పాల్పడిందంటూ విద్యార్థి సంఘాలు, విద్యార్థిని తల్లిదండ్రులు తులసి రామ్ రెడ్డి, దీపు లతోపాటు బంధువులు శనివారం శీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ధర్నా చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటనతో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ కళాశాల వద్దకు చేరుకొని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థిని వైద్య ఖర్చులను ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం చెల్లించి న్యాయం చేయాలని ఆదేశించారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వేధింపులతోనే నందిని రెడ్డి ఆత్మహత్యాయత్నానికి ఇంజనీరింగ్ కళాశాల ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఇతర విద్యా సంఘాలు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్న కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఉద్యాభివృద్ధికి తల్లిదండ్రులు ప్రోత్సాహించాలి




**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండూరుపాలెం, తూపిలిపాలెం గ్రామాల్లో శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాస్ కేంద్రాలను శనివారం ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన అబ్దుల్ కలాం దేశంలోనే అత్యున్నత రాష్ట్రపతి పదవిని పొందడం జరిగిందని ఆయన్ను ఆదర్శంగా తీసుకోని విద్యార్థుల భవిష్యత్ కు తల్లిదండ్రులు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫిషరీష్ డెవలప్ మెంట్ బోర్డు మాజీ సభ్యులు, రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షులు కె పోలయ్య, తూపిలి పాలెం గ్రామ పెద కాపు మహేంద్ర, కొండూరుపాలెం కాపు యన్నావూరు, గ్రామ పెద్దలు వెంకటేష్,కొండూరు చిన్న వెంకటేశ్వర్లు, ట్రస్ట్ టీచర్లు రజిత, అలేఖ్య పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



**కోట, మేజర్‌న్యూస్:** కోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం ద్విచక్ర వాహనాన్ని వాకాడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి తలకి బలమైన గాయమైంది. అక్కడ చూసిన స్థానికులు వెంటనే గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సు వేగంగా రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అక్కడ చూసిన స్థానికులు చెప్తున్నారు.

## సీఎం చేత ప్రశంసా పత్రంను అందుకున్న కోట తహశీల్దార్



**కోట, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను సమయంలో సంసి ద్ధత, సహాయక చర్యలలో అంకితభావం, నాయకత్వం, అవిశ్రాంతి కృషికి, ఇలాంటి సవాలు సమయాలలో పౌరుల భద్రత,శ్రేయస్సును నిర్ధారించడంలో తాహసిల్దార్ నిబద్ధత,సామర్థ్యం,కరుణకు గుర్తింపుగా ప్రజాసేవ యొక్క అత్యున్నత ప్రమాణాలకు ఉదాహరణగా ఈ ప్రశంసా పత్రం నిలుస్తుంది. ఏపీ ప్రభుత్వం కోట తహశీల్దార్ కే.జ య జయరావు యొక్క ఆదర్శప్రాయమైన సహకారానికి హృదయపూర్వక ప్రశంసలు కృత జ్ఞతలు తెలిపారు. మొంతా తుఫాన్ లో విధులు పట్ల నిర్లక్ష్యం చేయకుండా మండలంలో సమ స్యాత్మకమైన పలు గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు అధికారు లను, ప్రజలను అప్రమత్తం చేయడంలో తనదైన శైలిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శనివారం విజయవాడలో తహసీల్దార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## పొట్టి శ్రీరాములు ఘనంగా నివాళి



**కోట మేజర్‌న్యూస్ :** కోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా శనివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి నంద, నున్నా లక్ష్మి నారాయణ, సొల్లేటి సురేష్ తదితరులు పొట్టి శ్రీరాములు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల కోసం తన ప్రాణాల సైతం పొట్టి శ్రీరాములు త్యాగం చేశారని గుర్తు చేశారు.

## తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** తెలుగు భాషా పరిరక్షణ ధ్యేయంగా చిత్తూరు జిల్లా పలమనేరులో 2012 నవంబర్ ఒకటవ తేదీన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన పి. తులసినాథం నాయుడు,పుష్ప దంపతులు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించారు. స్థాపించిన నాటి నుండి నిరంతర కార్యక్రమాలతో 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని నవంబర్ రెండవ తేదీ ఆదివారం పలమనేరులోని సొంత కళామందిరంలో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నది. సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు లక్షల పుస్తకాలను పంచిపెట్టడం జరిగింది. సంవత్సరానికి 70 నుంచి 80 కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పద్యాల పోటీలు, వ్యాసరచన పోటీలు, కథల పోటీ లు లాంటివి నెలకొక కార్యక్రమం నిర్వహిస్తూ ఇప్పటివరకు వేలాదిమంది పిల్లలకు ప్రశంశాపత్రాలు జ్ఞాపికలు పుస్తక బహుమతులు అందించి పిల్లల్లో తెలుగు భాష పట్ల ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ప్రతివేమన జయంతి సందర్భంగా వంద వేమన పద్యాలు చెప్పగలిగే పిల్లలకు వెయ్యి రూపాయలు నగదు తో పాటు బహుమతులు ఇస్తున్నారు. కవులు రచయితలను తరచుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సత్కరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. వేసవి సెలవులలో పిల్లలకు తెలుగు భాషా మరియు నైతిక విలువలు నేర్పడానికి ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల నిర్వహణ కోసం 50 లక్షల రూపాయల విలువైన సొంత కళామందిరాన్ని నిర్మించుకున్నారు. అవధానాలు, కవి సమ్మేళనాలు ప్రముఖ కవులు, రచయితల జయంతులు, వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా తమ సొంత నిధులతోనే చేయడం విశేషం. ఈరోజు 13వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే నెలవల

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా సొసైటీ కార్యాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే ప్రభుత్వంపై వైసీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని సులూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ అన్నారు. నాయుడుపేటలోని లోతువాణిగుంట వద్ద పెన్షన్ దారులకు పెన్షన్ నగదు అందజేసిన అనంతరం సొసైటీ కార్యాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజాసేవకే పని చేస్తున్నారన్నారు. మొంథ తుఫాన్ లో సైతం ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ మాగర్ల రాజేంద్ర, ఎంపీడీవో సురేష్ బాబు, వ్యవసాయ అధికారి గణేష్, టిడిపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాయకులు పసల గంగా ప్రసాద్, బల్లి ముత్యాలయ్య, నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే తెదేపా లక్ష్యం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మహిళల స్వయం ఆర్థిక అభివృద్దే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అన్నారు. స్థానిక శ్రీ శక్తి భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఏపీఎం గున్నయ్య ఆధ్వర్యంలో 70 మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు,60 మంది రైతులకు పట్టలను కిషోర్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం బ్యాంకు లింకేజీ,సామాజిక పెట్టుబడి, గ్రూపు అంతర్గత అప్పులు,స్త్రీనిధి, ఆయా రుణాల ద్వారా మహిళలు సొంత అవసరాలకు వినియోగించుకుంటున్న నేపథ్యంలో వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మహిళల కోసం రైతు ఉత్పత్తి దారుల సమైఖ్యాలను నెలకొల్పి వ్యవసాయ రంగంలో మహిళలు రాణించేలా అవసరమైన పనిముట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిమేడు, అరవపాలెం సర్పంచులు ఈదూరు సుందరయ్య,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు దువ్వూరు సుధాకర్ రెడ్డి,బీసీ సెల్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామయ్య ఆచారి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేస్తుంది

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేసేలా నిర్ణ యాలు చేపడుతుందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. మాజీమంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గసూచనలు మేరకు ఓజిలి మండలంలోని, ఇనుగుంట, రావిపాడు, గుర్రంకొండ, ఆరిమేను పాడు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలు సేకరించారు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యంపేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందించాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపీ పాలనలో కేవలం రెండేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. మిగిలిన 10 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాల్సింది పోయి, వాటిని ప్రైవేటుపరం చేసేందుకు పన్నుతున్న కుట్రలు అన్ని ఇన్ని కావన్నారు. తన అనుచరులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పజెప్పి తద్వారా వేలకోట్లు దండుకోవాలని చూస్తున్న ద్రోహి చంద్రబాబు అని.. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్ కు అందిస్తామని, ఈనెల 04వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంద విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, అత్తివరం వైకాపా సీనియర్ నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి,ఉప సర్పంచ్ సుకుమార్ రాజు, పిండుకూరు మధుసూదన్ రెడ్డి,ఆజ్మతుల్లా, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్ కుటుంబ వీరవిధేయుడు కి రాష్ట్ర కార్యదర్శి

**- పావురాల గుట్ట నుండి వైసీపీ అధినేత జగన్‌తో ప్రయాణం**

**- వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గా ఓడూరు వినోద్ రెడ్డి**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** వై.యస్ కుటుంబం కి వీరవేధేయుడుగా ఉన్న ఆర్లపాడు గ్రామానికి చెందిన ఓడూరు వినోద్ కుమార్ రెడ్డి కి రాష్ట్ర స్థాయిలో అరుదైన పదవి దక్కింది.వైఎస్ఆర్సిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గా ఓడూరు వినోద్ రెడ్డి నూతనంగా నియామకం అయ్యారు.వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కర్నూల్ లో లోని పావురాల గుట్టలో నుండి మొదలైన అయన ప్రస్థానం నేడు రాష్ట్ర స్థాయి వరకు తీసుకు వచ్చింది.గతంలో జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్రలో,ప్రజాసంకల్ప యాత్రలో పాల్గొంటూ వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తమను నమ్మి తమకు ఇచ్చిన యువజన విభాగం కు సంబంధించిన పదవులకు న్యాయం చేస్తామని, రాష్ట్ర స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. వైకాపా నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు సమిష్టి కృషితో కూటమి ప్రభుత్వం ఆవిలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై సంఘటితంగా పోరాటం చేస్తారన్నారు. నియామకానికి కృషి చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య కు,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు.

## నేడు చిత్తూరులో గాండ్ల ఉద్యోగుల ఉపాధ్యాయ పెన్షనర్ ల ఆత్మీయ సమావేశం

**- జిల్లా అధ్యక్షులు ఎ.ఆర్.కుమార్**



**పలమనేరు మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు జెడ్పీ సమావేశ మందిరంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ఆర్. కుమార్ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 2025 మార్చిన జరిగిన 10వ తరగతి ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన గాండ్ల విద్యార్థులకి మరియు తమ తమ శాఖలలో ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్ లకు సన్మాన సత్కార కార్యక్రమ మహోత్సవంఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం చిత్తూరు నగరం పాత జిల్లా పరిషత్ మీటింగ్ హాల్,వెల్లూరు రోడ్డునందు జరుపుతున్నామన్నారు. కనుక ఈ పాటికే పేర్లు నమోదుచేసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఉద్యోగులు ఉపాధ్యాయ పెన్షనర్ లు తప్పక పాల్గొనాలని కోరారు.

## ఎస్వీయూ రెక్టార్ అప్పారావు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నూతన రెక్టార్‌గా గతంలో ఇంచార్జి వీసీగా పనిచేసిన ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు శని వారం వీసీ నర్సింగరావు నియామక పత్రం అందజేశారు. విశ్వవిద్యాలయంలో సుదీర్ఘ బోధన, పరిశోధన, పరిపాలన అనుభవం గల అప్పారావు సేవలు విశ్వవిద్యాలయానికి అవసరమని గుర్తించి ఈ పదవిలో నియమించినట్లు వీసీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ నర్సింగరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు రెక్టార్‌గా నియమితులైన ప్రొఫెసర్ అప్పారావును అభినందించారు.

# అంకుర హాస్పిటల్ తిరుపతిలో చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో కలిసి తిరుపతిలోని అంకుర హాస్పిటల్‌లో తన కొత్త సౌకర్యాన్ని సగర్వంగా ప్రారంభించింది. పిల్లలకు సమగ్ర అభివృద్ధి సంరక్షణ అందించే లక్ష్యంతో దీనిని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష యాదవ్, తిరుపతి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బాల కృష్ణ నాయక్, ఐఏపీ అధ్యక్షుడు డాక్టర్ ఎ.రామకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం తర్వాత ఆయే ఫౌండేషన్ ఆశ్రిత సిడిసి సహకారంతో ఉచిత చైల్డ్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించబడింది. ఇది నిపుణుల సంప్రదింపులు అభివృద్ధి, ప్రసంగం, వృత్తి పరమైన ప్రవర్తనా సవాళ్లకు ముందస్తు స్క్రీనింగ్‌ను అందిస్తుంది. ఇన్-హౌస్ కన్సల్టెంట్ల బృందంలో పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రవి చంద్రబీ చైల్డ్ న్యూరో సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్లు డాక్టర్ కె కవిత డాక్టర్ ఎస్ భారతి ఉన్నారు వైద్య డైరెక్టర్ డాక్టర్ ఎ.వంశీ కృష్ణ, పిల్లల వైద్యుడు, డాక్టర్ పార్థ సారధి డాక్టర్ రమణ పీడియాట్రిసినాస్ ఈ చొరవ అంకురా హాస్పిటల్స్ యొక్క పిల్లల అభివృద్ధి ఆరోగ్యం ముందస్తు జోక్యాన్ని ప్రోత్సహించడానికి నిబద్ధతను బలోపేతం చేస్తుంది, ప్రతి బిడ్డ వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవ డానికి సకాలంలో మద్దతు పొందేలా చేస్తుంది. చైల్డ్ డెవలప్‌మెంట్‌సెంటర్ సమగ్రసేవలను అందిస్తుంది డెవలప్‌మెంటల్ స్క్రీనింగ్ అసెస్‌మెంట్‌లు స్పీచ్ లాంగ్వేజ్ థెరపీ ఆక్యుపేషనల్ థెరపీ బిహేవియరల్ సైకలాజికల్ కౌన్సెలింగ్ పేరెంటల్ గైడెన్స్ ఎర్లీ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్‌లు మొదలగునవి.

# విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలి

## డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం అలవరుచుకోవాలని డిఆర్‌డిఏ పీడి శ్రీదేవి తెలిపారు. శనివారం చిత్తూరు నగరంలోని సావిత్రమ్మ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డిఏ పీడి శ్రీదేవి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాసా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూరు యాజమాన్యం వారు కళాశాలకు కంప్యూటర్ ప్రింటర్‌లను ఇవ్వడంతో పాటు 300మంది కళాశాల విద్యార్థులకు యూనిఫామ్‌ను అందించారు. యాజమాన్యానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథి డిఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యజ్ఞానంతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పుతుందని, ఒక లక్ష్యనిర్దేశంతో ముందుకుసాగి, తమలో దాగున్న నైపుణ్యాన్ని గుర్తించి, తదనుగుణంగా విజయాన్ని సాధించాలన్నారు. గురువులు, తల్లి దండ్రులు నేర్పే మంచి లక్షణాలతో పాటు జ్ఞానాన్ని సందర్భానుసారంగా అన్వయించుకుంటూ జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని, అనవసర వ్యాపకాలతో జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసుకోకూడదన్నారు. తాజా ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ అర్షద్‌హుస్సేన్ మాట్లాడుతూ సమాజం నుంచి తీసుకోవడమే కాదు మనం సమాజానికి ఏమి చేయగలము ఆలోచించి ఆచరణలో పెట్టాలి అన్నారు. తాజా ఫుడ్స్ మేనేజర్ సుమీర్ అహ్మద్ సావిత్రమ్మ కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థులను అభినందిస్తూ, కళాశాలలో ఉన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోటే ఉన్నత ఆశయాలను సాధించగలరన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఉషారాణి మాట్లాడుతూ సావిత్రమ్మ కళాశాల అంచలంచలుగా ఎదుగుతూ అభివృద్ధిని సాధించిందని, తగనుగుణంగా విద్యార్థులు సైతం క్రమశిక్షణతో డిగ్రీ పూర్తి చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ షమ్స్ అక్తర్,డాక్టర్ బి తిరు కుమార్,డాక్టర్ టి వినీల, డాక్టర్ ఎం.సంధ్యారాణి, డాక్టర్ బి రమాదేవి, డాక్టర్ ధర్మమూర్తి,డాక్టర్ శివరాగిణి, డాక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కుమారి, శివశంకర్, సురేష్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాలలో విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన తిరుపతి జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో, శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు



వక్తృత్వ పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో మొదటి స్థానం నిలిచారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు చేతుల మీదుగా మొదటి బహుమతిగా రూ.5వేలు, మూడవబహుమతి క్రింద రూ.2వేలు నగదును, ప్రశంసా పత్రాలు అందుకొన్నారు. ప్రతిభ చూపిన పి.శశాంక్, డి.నిశాంత్ చక్రవర్తి విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

# పోలీసు స్మారక పోటీలలో విజేతలుగా ఎస్పీడబ్ల్యూ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ స్మారక జ్ఞాపక వారోత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత సాంకేతికయుగంలో సామాజిక మాధ్యమాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, వక్తృత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల బి ఢిల్సి, ఎస్ దీక్షిత విద్యార్థినులు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ప్రతిభచూపిన విద్యార్థినిలకు ఎస్పీ సుబ్బరాయుడు శనివారం రూ.3వేలు నగదు బహుమతితో పాటు, ప్రశంసాపత్రం, మెమోంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో ఇలాంటి వాటిలో పాల్గొనడం ద్వారా పోటీ తత్వం అలవడుతుందని, పోటీ తత్వంతోనే ప్రతిభా వికాసం మెరుగవుతుందని కొనియాడారు.



# ఆర్గానిక్ పద్ధతిలో పండించే విధంగా రైతులను ప్రోత్సహిస్తాం

## నవయుగ ఆర్గానిక్ ఫ్రెష్ మార్ట్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల వారీగా ఉన్నటువంటి ఎఫ్‌పిఓ, పిఏసిఎస్,ఎంఎసిఎస్ సంస్థలను తమతో కలుపుకుని వేలాది మంది రైతులకు ఆర్గానిక్ పద్ధతిలో పంటలను పండించే విధంగా తాము ప్రోత్సహించి, వారికి కావలసిన అన్ని రకాల ఇన్పుట్స్‌లను అందిస్తామని నవయుగ ఆర్గానిక్ ఫ్రెష్ మార్ట్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ హార్టికల్చర్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హార్టికల్చర్ మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న వెజిటబుల్ క్లస్టర్ ప్రోగ్రాంలో నవయుగ హెల్త్ ఆర్గనైజేషన్, చారిటబుల్ సంస్థ ఎన్నిక కావడం గర్వంగా ఉందన్నారు. ఈ క్లస్టర్ వల్ల తిరుపతి జిల్లాలోని 33మండలాల్లో ఉన్న రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మన జిల్లాలో మొట్టమొదటిసారిగా 160 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ రావడం గర్వించదగ్గ విషయమన్నారు. దీనిని ఒకచోట ప్రారంభించకుండా ఏడు నియోజకవర్గాలలో సమానంగా మినీ క్లస్టర్ లాగా విభజించడం వల్ల అన్ని ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఒక్కోచోట 20 కోట్ల వ్యయంతో ప్రారంభించడం వల్ల 250 మంది వరకు యువతకు ఉద్యోగాలు వస్తాయి. అలాగే 2000 మంది రైతుల ద్వారా వేల మంది కస్టమర్లకు మంచి ఆహారం లభిస్తుందన్నారు. జిల్లాలోని ఎనిమిది మినీ క్లస్టర్ల నుండి నేరుగా స్థానిక తిరుచానూరు మ్యాంగో మార్కెట్ లోని ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ వి.హెచ్.టి క్లస్టర్ నందు శుద్ధిచేసి నేరుగా జిల్లావ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా 100కు పైగా నవయుగ ఫ్రెష్ మార్ట్ లను ప్రారంభిస్తున్నామన్నారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి ఆలోచించాల్సింది. తమ బిడ్డలకు ఎంత ఆస్తులు ఎంత డబ్బు సమకూర్చాము అన్నది కాకుండా, వారికి ఎంత ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించామన్నది ఆలోచించాలన్నారు. సమావేశంలో ఆర్గానిక్ ఫార్మర్ వెంకటరామరాజు, మాజీ ఎయిర్‌ఫోర్స్ అధికారి, ఆర్గానిక్ ఫార్మర్స్ డెవలప్మెంట్ ఎఫ్‌పిఓ అధినేత గంగాధర్, ఆర్గానిక్ ఫార్మర్స్ డెవలప్మెంట్ ఎఫ్పిఓ అధినేత శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గరుడ వారధిపై ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు కొనసాగుతున్నాయి

**ప్రతి మలుపు వద్ద బ్లీకింగ్ లైట్లు, రేడియం ఏరో మార్క్స్, సేఫ్టీ మెజర్మెంట్స్ తీసుకోవడం జరుగుతుంది**

**అధిక వేగం ప్రమాదకరం... వాహనం నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి : ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గరుడ వారధి ఫ్లైఓవం పై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ మౌర్య ప్లానింగ్ అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది. గత కొన్ని రోజులుగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రమాద నివారణ చర్యలను కొనసాగిస్తున్నారు. ఫ్లైఓవర్‌పై రాత్రింబవళ్లు ట్రాఫిక్ పోలీసులు పహారా కాస్తూ, వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి మలుపు వద్ద బ్లీకింగ్ లైట్లు, రిఫ్లెక్టివ్ ఏరో మార్కులు, సేఫ్టీ బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతోంది. రహదారి మొస్తరు వర్షాల్లోనూ స్పష్టంగా కనబడేలా రేడియం మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈరోజు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, స్వయంగా గరుడ వారధిని సందర్శించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు సంబంధిత అధికారులు, ట్రాఫిక్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ పేర్కొంటూ, “చిన్న ప్రమాదం కూడా జరగకుండా ప్రతిమలుపు వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. వేగ నియంత్రణే భద్రతకు మూలం. అధిక వేగం ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతుంది. ప్రతి వాహనదారుడు నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. యువతకు విజ్ఞప్తి చేస్తూ బైక్ నడుపుతూ మొబైల్ వాడకండి. హెల్మెట్ లేకుండా రోడ్డెక్కవద్దు, ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణ కల్పించినా, స్టంట్స్ చేయడం, రిల్స్, షార్ట్ ఫిలిమ్స్ తీయడం ద్వారా కొన్ని పరిస్తుల్లో మీ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తారు. మీ భద్రత మీ చేతిలోనే ఉంది,” అని పిలుపునిచ్చారు. ఎస్పీ ప్రజలకు సూచిస్తూ వర్షకాలంలో గరుడ వారధి వంటి ఎత్తైన ప్రాంతాల్లో వాహనాలు నడపేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎవరైనా ప్రమాదకర పరిస్థితిని గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ట్రాఫిక్ పోలీసులు, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో ఈచర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలందరూ పోలీసు శాఖతో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (శాంతి భద్రత) రవిమనోహర్ ఆచారి, ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం , ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణచారి, సీఐ సంజీవి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి మార్క్ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ**

**32వ డివిజన్ ఇంచార్జ్ బెల్లం సతీష్, ఏపీ బీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యర్శి హేమావతి**



**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** యావత్ ప్రపంచంలోని రాష్ట్రాల అభివృద్ధిలో ఏముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను ఆంధ్ర రాష్ట్రంలో అమలుపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కేరాఫ్‌గా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని వృద్ధ, వికలాంగ, వితంతువుల కోసం ముఖ్యమంత్రి మానస పుత్రికగా పేరుందిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారని 32వ డివిజన్ ఇంచార్జ్, చిత్తూరు పార్లమెంటరీ కార్యదర్శి బెల్లం సతీష్, టిడిపి నాయకురాలు, ఏపీ బీసీ సంక్షేమ రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి హేమావతిలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో నడుస్తున్న చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామన్నారు. శనివారం 32వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఎండ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం నియోజకవర్గ అభివృద్ధికి కేర్ ఆఫ్ నిలిచారన్నారు. నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు సింహంగా మారారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను రప్పించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధిపై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారన్నారు. అందుకు నిదర్శనం ప్రస్తుతం చిత్తూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. అందులో అత్యంత ముఖ్యమైనది చిత్తూరు ప్రజలను పట్టిపీడిస్తున్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు రోడ్ల క్రమబద్ధీకరణ పనులు చేపట్టడమేనన్నారు. రోడ్ల విస్తరణలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజల పక్షాన నిలబడి ఆ పనులను విజయవంతంగా చేయిస్తున్న ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి ఆ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న ఘనత కూడా గురజాల జగన్ మోహన్‌కి చెందుతుందని అలాగే 32వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్ కార్యదర్శులు హరికృష్ణ, దీపక్, శానిటేషన్ మేస్త్రి దేవేంద్ర, తెలుగుదేశం పార్టీకి చెందిన కమాల్, నాగేంద్ర, ఢిల్లీ పాల్గొన్నారు.




# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, వసంతపురం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, స్టేట్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్, నితీష్ రామ్, డాక్టర్ వెంకట ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ సంధ్య, వైద్య అధికారి, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించారు. ముఖ్యంగా సిహెచ్, యొక్క పనితీరు ప్రజలకి ఎటువంటి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. (విలేజ్ హెల్త్ క్లినిక్)ని క్షుణ్ణంగా పరిశీలించడం, రికార్డులను చూడడం, క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన, రోగులను విచారించడం జరిగింది. చికిత్సలు ఏ విధంగా అందిస్తున్నారు. సరైన సమయంలో రోగులకు కావాల్సిన మందులను అందుబాటులో ఉంచి సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీయడం జరిగింది. రోగులు స్పందించి అన్ని విధాలుగా బాగా చూస్తున్నారన్నారు. రెండు మూడు రోజులలో, సెంట్రల్ టీం వస్తుంది కాబట్టి విలేజ్ క్లినిక్‌కి సంబంధించిన ఏఎన్ఎంలు, ఆశాలు పనితీరు గురించి సేకరణ చేశారు. ముఖ్యముగా, ఇక్కడ ప్రజలు వీలు గురించి మంచిగా చెప్పడం సిబ్బంది యొక్క పనితీరు గురించి మెచ్చుకున్నారు. ఈ విధంగానే ప్రజలకి నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని, వైద్యాధికారికి సిబ్బందులకి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏఎన్ఎం జబ, సెల్వి, హేమలత, ఉమామహేశ్వరి, విజయ, సూర్యనారాయణ, చంద్రశేఖర్, ఆశాలు పాల్గొన్నారు.

# హాథీరాంజీ మఠంను పాత తరహాలోనే పునర్నిర్మిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మొత్తంగా 10 జోన్లుగా విభజిస్తే అందులో ఉత్తరం వైపున ఉన్నటువంటి రోడ్డు మొదటి అంతస్తు భాగం పూర్తిగా ధ్వంసమయ్యాయని తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రసన్న కుమార్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ ఆర్.ఎన్,ఎస్ మూర్తి విజయవాడ వారు తెలిపారన్నారు. అందులో ఉత్తరం వైపు ఉన్న రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు పూర్తిగా ధ్వంసమయ్యాయని, అలాగే కారిడార్ కూడా ద్వంసమయిందని రూఫ్ కూడా చాల వరకు పాడయిందని అన్నింటిని కూడా పునర్ణిర్మాణం చేయవచ్చని పరిశీలించి తెలిపారన్నారు. పూర్వం దీనిని మద్రాస్ టెర్రస్ రూఫింగ్ టెక్నాలజీని ఉపయోగించి నిర్మించారని, అదే తరహాలో ఇప్పుడు పునర్నిర్మాణం చేయవచ్చున్నారని తెలిపారు. ఇందులో కేవలం సున్నపు మోర్టారు, చెక్క, ఇటుకలను మాత్రమే ఉపయోగిస్తారని, ఇందులో సిమెంటు, కాంక్రీటు మరేవి లేవని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం దీనిని రెయిన్ ఫారెస్ట్ సిమెంట్ కాంక్రీట్ అని పిలుస్తామన్నారు. త్వరితగతిన పునర్ణిర్మాణం చేసి బంజారాలకు సంబంధించి భక్తులకు వసతి సౌకర్యం, వ్యాపారస్తులకు కూడా వారి సౌకార్యార్థం దుకాణాలను అందుబాటులోనికి తిసుకోస్తామని తెలిపారు. కావున హంథిరాంజీ మఠంను అధికారులు, సాంకేతిక నిపుణుల సమన్వయంతో పునర్నిర్మించుటకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్‌డిఓ రామ్మోహన్, శ్రీకాళహస్తి ఈఓ బాపిరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ కార్పోరేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేష చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటి మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ నరసింహ చారి, హంథిరాంజీ మఠ0 ఇంజనీర్, మునిసిపల్ కార్పోరేషన్ ఇంజనీర్లు, తిరుపతి తహసీల్దార్ సురేష్, పలు రాజకీయ ప్రజా ప్రతినిధులు, దుకాణాదారులు పాల్గొన్నారు.

# జీతాలు వచ్చేనా.. మా కష్టాలు తిరేనా..

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగుల పరిస్థితి ధయనీయంగా మారింది. కూటమి ప్రభుత్వ ఏర్పడిన గత 30నెలల నుంచి ఏ రోజు నెల ఒకటి, రెండు తారీఖులలో జీతాలు పడిన దాఖలాలు లేవు. దీంతో వర్సిటీలో పనిస్తున్న ప్రతి టీచింగ్, నాన్టీచింగ్ ఉద్యోగి అప్పుల పాలవుతున్నారు. నెల ఒకటి రెండు తారీఖులలో ఈఎంఐలు, బ్యాంకు రుణాలు, వడ్డీలు చెల్లించలేక ఇంటిలో బంగారు నగలను తాఖట్టు పెట్టి జీవనం సాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రధానంగా ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఉద్యోగికి నెల ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామని ప్రగల్భాలు పలికారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికి ఒక నెలలో కూడా ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించిన దాఖలాలు లేవు. దీంతో ఉద్యోగులు కూటమి ప్రభుత్వ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జీతాలు వచ్చేనా మా కష్టాలు తీరిన అంటూ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎస్వీయూ అధికారులు తమకు జీతాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా ప్రారంభమైన బాలోత్సవం

**పది వేల మంది విద్యార్థులతో పిల్లల పండుగ**

**పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించాలి - కలెక్టర్**

**6 వేదికలపై సాంస్కృతిక పోటీలు నిర్వహణ**

**ఎస్.జి.ఎస్. వేదికగా ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు**

**నేడు ముగింపు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పిల్లలు పాఠ్యపుస్తకాలతో చదువుల ఒత్తిడికి గురికాకుండా వారిలో దాగిన కళను వెలికితీసేలా ఇటువంటి బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. పిల్లలను చూస్తుంటే వారిలో ఒకరిగా కలసిపోయి నా చిన్నతనంలో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలు గుర్తుకు వస్తుయన్నారు. తెలుగు భాషా ఔన్నత్యం కోసం, పిల్లల ఆలోచనలకు పదునుపెడుతున్న బాలోత్సవం కమిటీకి జిల్లా యంత్రాంగం తరపున సహాయసహకారాలు అందిస్తామన్నారు. తిరుపతి నగరంలోని శ్రీ గోవిందరాజస్వామి డిగ్రీ కళాశాల వేదికగా తిరుపతి బాలోత్సవం 4వ పిల్లల పండుగ బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం అధ్యక్షత ప్రారంభమైంది. డిఇఓ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్నీ పాఠశాలల పిల్లలను ఈ బాలోత్సవంలో భాగస్వామ్యం చేయడం జరిగిందని. పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జగన్నాథం, రమేష్‌నాథ్ లింగుట్ల, పి.సి.రాయులు, విక్రమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆటాపాటలతో పిల్లల ప్రతిభకు తార్కాణంగా ఈ బాలోత్సవం నిర్వహించడం తిరుపతికే గర్వకారణమన్నారు. ఫ్యాన్సీ డ్రెస్, బొమ్మకు కథ రాయండి, కథా చెబుతాను ఊ కొడతారా, కథా రాయడం, స్టోరీ రైటింగ్, స్పెల్ బీ, ఉక్తలేఖనం, గజిబిజి సరిచేద్దాం, మ్యాప్, మెమోరి టెస్ట్, తెలుగు దినపత్రిక పఠనం, లేఖారచన, బెస్ట్ ఫ్రం వేస్ట్, జానపద నృత్యం, ఇన్స్ట్రుమెంట్, బుర్రకథ, ఏక పాత్రాభినయం, క్లాసికల్ డాన్స్, దేశభక్తి గీతాలాపన, లఘునాటిక, చదరంగం వంటి అంశాలపై ఆసక్తికరంగా పోటీలు జరిగాయి. రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి బాలోత్సవం వ్యవస్థాపకులు మల్లారపు నాగార్జున స్వాగతం పలికి బాలోత్సవం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో బాలోత్సవం అధ్యక్షులు నడ్డి నారాయణ, సుంకర రెడ్డెప్ప, పయ్యావుల గురునాథం, పంచముఖేశ్వరరావు, మునిలక్ష్మి, తహరున్నీసా బేగం, రమణ, రండి, కుప్పుస్వామి, లక్ష్మినారాయణ, సుబ్రమ ణ్యం, ముని రాజు, రవీంద్ర, ప్రసాద్‌చౌదరి, మణికంఠ మురళిగోపాల్, జయరామయ్య, ఆమూరి సుబ్రమణ్యం, జ్యోతిప్ప, నెమిలేటి కిట్టన్న, రెడ్డిప్ప, మోహన్ మూర్తి, బండి మధుసూధన్ రెడ్డి, ఆకుల మల్లేశ్వరరావు, షాజహాన్, యువశ్రీ మురళి, పేరూరు బాలసుబ్ర మణ్యం, అంకమనాయుడు, గోవిందయ్య, శ్రీనివాసులు, యర్రయ్య, శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నేడు జరిగిన వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.





# నేటి నుంచి రుద్రపాద ముక్కోటి ఉత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తొండవాడ స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో నవంబరు 2 నుంచి 10వతేదీ వరకు రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈక్రమంలో తొలిరోజు ఉదయం విభూది అభిషేకం, సాయంత్రం ఉత్సవాలకు భూమిపూజ చేయనున్నారు. 2న అంకురార్పణ, కలశస్థాపన, మండపారాధన, గణపతి హెూమం, ధ్వజారోహణం, పూర్ణాహుతి జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై వినాయకస్వామి, 3న ఉదయం మయూర వాహనంపై సుబ్రమణ్యంస్వామి, రాత్రి సింహవాహనంపై ఆనందవల్లీ అమ్మవారు, 4న ఉదయం శేషవాహనం, రాత్రి భూత వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు. 5వతేదీ రాత్రి నందీవాహనంపై, 6న కామధేను వాహనంపై, 7న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై, 8న కల్పతరువు వాహనంపై, 9న నంది, రావణాసుర వాహనాలపై స్వామిఅమ్మవార్లు దర్శనమిస్తారని ఆలయ ధర్మకర్త మొగిలి రఘునాథరెడ్డి వివరించారు.

## జగపతిరామయ్యకు ఉద్యోగులు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలోని పశు వైద్య కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ పి జగపతి రామయ్యను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఇటీ వల ఆయన డాక్టర్ బిఆర్ అంబేకర్ అత్యంత ప్రతిష్టా త్మకమైన అనాటమిస్ట్ పురస్కారం లభించింది. ఈ మేరకు శనివారం వెటర్నరీ యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిన్నబాబు, భీమా ముని రాజా డాక్టర్ జగపతి రామయ్యను శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని శ్రీవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. యూనియన్ నాయకులు సభ్యులు ఎల్ సింహాచలం, చెన్నకేశవులు, సుభాన్, దేవా, మురళి నాయుడు, మమత జ్యోతి, స్వర్ణలత, పద్మావతి, సాజిద సన్మానించిన వారిలో ఉన్నారు.

## 4న తిరుపతిలో జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడ్‌ఆఫ్, డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 4తేదీ బాలాజీ కాలనీలోని ఎస్వీసిసి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందులో శ్రీసిటీ, మేనకూరు సెజ్, ఈఎంసీ క్లస్టర్, చెన్నైలోని 18 బహుళ జాతీయ కంపెనీలలో 860పైగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు చేపట్టనున్నారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8143576866, 9988853335 నంబర్లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం కోరారు.

## అవ్వ తాతలకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోగంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ శనివారం మండలంలోని చెంచుగుడి గ్రామంలో అవ్వ తాతలకు పింఛన్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేసి ఆదుకుంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్లను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కుల మత, వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం అభిషేకం పూజలుచేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఇంటింటికి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అధ్వర్యంలో మండలం గుండ్రాజు కుప్పం పంచా యతీలో తెలుగు దేశం కార్యకర్తలు డి లక్ష్మిపతి రాజు, డి ఉమా పతి రాజు, ఎస్ ధనంజయ రాజు, సి రవి రాజు మరియు కూట మి కార్యకర్తలు అందరూ కలిసి ఎన్టీఆర్ బరోసా పెన్షన్‌ను విజయవంతంగా పంపిణీ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొణతనేరి పంచాయతీ గుర్రప్ప నాయుడు కండ్రిగ లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలు పెక్షన్లు కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తొట్టంబేడు మండలం అధ్యక్షులు రావిళ్ల మునిరాజ నాయుడు సందేశం మేరకు పెక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు మల్ల రావు శంకర్ నాయుడు బూతు ఇంచార్జ్ సింగమాల బాస్కరయ్య, గ్రామస్తులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి



**గంగాధర నెల్లూరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని పెనుమూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, టిడిపి జిల్లా టి ఎన్ యుసి అధికార ప్రతినిధి జీవరత్నం లు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తూగుండ్రం పంచాయతీ పలు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ వారు పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శంకర్, గ్రామ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, పంచాయతీ సెక్రెటరీ శిరీష, వీఆర్వో ప్రభావతి, మహిళా పోలీస్ జయశ్రీ, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్ధన్, డిజిటల్ అసిస్టెంట్ గీత, సర్వేయర్ శంకర్ పాల్గొన్నారు.

# 5కే రన్ పేరిట రూ.449లు వసూలు చేయడం దారుణం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియాన్ని కమర్షియల్ ప్రోగ్రామ్ల కోసం వినియో గించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పలు విద్యార్థి సంఘాలు ఆరోపించారు. ఎస్వీయూలో స్టేడియంలో 5కే రన్ పేరుతో ఓ ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తున్న ప్రోగ్రాంపై విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌ఎస్పీ ఎస్వీయూ విద్యార్థి సంఘం అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమా ర్ మాట్లాడుతూ వర్సిటీ పరిధిలోని స్టేడియాన్ని 5కేరన్ పేరు తో అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం దారుణ మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత జనవరిలో వర్సిటీ ప్రాంగణాలను ప్రైవేట్ వ్యక్తులకు గానీ, ఇతర వాణిజ్య కార్యక్రమాలకు గానీ ఇవ్వకూడదని స్పష్టమైన జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. నిబంధలకు విరుధంగా రిజిస్ట్రార్ భూపతి నాయుడు విద్యార్థి సంఘాల కార్యక్రమాలను అడ్డుకునే విధంగా వర్సిటీలో ధర్నాలు, చర్చా కార్యక్రమాలు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ ఉత్తర్వులను పక్కన పెట్టి, ఆదివారం ఎస్వీయూ ఎన్టీఆర్ స్టేడియంలో "ఇట్స్ మై కమ్యూనిటీ" గ్రూప్ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొనేవారి నుండి రూ. 449లు రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో వసూలు చేస్తున్నారని, అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు కంపెనీల బ్రాండింగ్ బ్యానర్లు స్టేడియం చుట్టూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్సిటీలో విద్యార్థి సంఘాల కార్యక్రమాలకు మాత్రం ప్రభుత్వ జీవోలను చూపిస్తూ అనుమతులు ఇవ్వకుండా వేధిస్తుంటే, ప్రైవేట్ వ్యక్తుల చేత లంచాలు తీసుకుని వారికి రెడ్ కార్పెట్ పరుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేయకపోతే, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన : కిలివేటి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** చావాలి పంచాయతీ నందు జరిగిన కోటి సంతకాల కార్యక్ర మానికి విశేషమైన స్పందన లభించిందని మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలి వేటి సంజీవయ్య అన్నారు. మండలంలోని చావాలి పంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం,రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకర బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితంగా సాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్ర పూర్వ కంగా ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు ప న్నాగం పడుతున్నారని విమర్శించారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధి నేత జగన్మోహన్ రెడ్డి గతంలో విద్య వ్యవస్థలు అనేక మార్పులు తీసుకొ చ్చారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడుతో పాఠశాల రూపు రేఖలను మార్చారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో అన్న దాత లు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం మూడు పంచా యతీల నందు కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. కార్యక్ర మంలో వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, చావాలి ఎంపి టిసి చింతకాని శ్యామలమ్మ, నాయకులు చింతకాని మధుసూదన్ నాయుడు, ఎల్లు మోహన్,సాగి జితేంద్ర, బండి బాలు పాల్గొన్నారు.

## యోగులపర్వతం కార్తీక దీపోత్సవం దివ్యంగా నిర్వహణకు సిద్ధం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతాప్ స్వామి దివ్య ఆశీస్సులతో, పవిత్ర యోగులపర్వతం వద్ద జరిగే కార్తీక దీపోత్సవం నవంబర్ 5, 2025 న భక్తి, వైభవాలతో జరగనుంది. ఈ పవిత్ర సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆహారం, త్రాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలు సమగ్రంగా సిద్ధం చేయబడ్డాయి. భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో దీపోత్సవంలో పాల్గొనునట్లు చర్యలు తీసుకున్నారు. ఉదయం నుండే అభిషేకాలు పూజలు మొదలవుతాయి దీపోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా 6 అడుగుల ఎత్తైన దివ్య దీపం (కొప్పెర) 1503 కేజీల నెయ్యి మరియు 2000మీటర్లు ఒత్తు సిద్ధం చేయబడింది. ఈ దివ్య దీపం ధర్మం, భక్తి, లోకకల్యాణం యొక్క ప్రకాశాన్ని ప్రతిబింబిస్తూ, ఆధ్యాత్మిక సందేశాన్ని వ్యాప్తి చేస్తుంది.వేలాది భక్తులు దీపాలు వెలిగించి, ప్రకృతి, ప్రజల, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయనున్నారు. ఈ దివ్యోత్సవానికి భక్తులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

## డిగ్రీ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ట్రైనింగ్ ప్రోగ్రాం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో ఐసిటి అకాడమీ సహకారంతో సియట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవల ప్మెంట్ శిక్షణ తరగతులు నిర్వ హించడం జరిగిందని కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులకు బిజినెస్ ప్లానింగ్, ప్రాజెక్ట్ డెవలప్మెంట్,మార్కెటింగ్ మొదలగు వివిధ అంశాలపై శిక్షణ జరిగింది.ఈ శిక్షణలో ట్రైనర్స్ అనేకమంది పాల్గొన్నారు.డాక్టర్ హరిత శీగమాల విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఐసిటి రిలేషన్షిప్ మేనేజర్ నాగేశ్వరయ్య, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ప్రశాంత్‌కి ధన్యవాదములు తెలుపుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని విభాగాలలో జరిపేలా ఐసిటితో కుప్పం డిగ్రీ కళాశాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డి.సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిటి కళాశాల కో ఆర్డినేటర్ బాలకృష్ణ, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏం. పార్థిబన్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళిదాసు సాహిత్యం దేశానికి జ్ఞాననిధి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహాకవి కాళిదాసు జ్ఞాన సాహిత్యం భారతదేశానికి ఒక జ్ఞాననిధిని జాతీయ సంస్కృత ఉత్పవిద్యాలయం విసి ప్రొఫెసర్ జీఎస్సార్ కృష్ణమూర్తి తెలిపారు. సాహిత్య విభాగం ఆధ్వర్యంలో మహాకవి కాళిదాసు జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. అకాడమిక్ భవనంలోని కాళిదాసు విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ ప్రొ.జీఎస్సార్ కృష్ణమూర్తి విచ్చేసి మహాకవి కాళిదాసు ఔన్నత్యాన్ని వివరించారు. అభిజ్ఞానశాకుంతలం భారతీయ కుటుంబ వ్యవస్థకు మూలమని, మేఘసందేశం కాళిదాసు నూతన ఆవిష్కరణకు ప్రతిరూపమన్నారు. ఆయన రచించిన కావ్యాలు నాటకాలు ఈ దేశానికి ప్రపంచానికి దిక్సూచికలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య విభాగ ఆచార్యులు ప్రొ.జె.బి.చక్రవర్తి, ప్రొ.రజనీకాంత శుక్ల, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.లలితారాణి, ప్రొ.కె. రాజగోపాలన్, సాహిత్య విభాగ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు చేయాలనే జ్ఞానం ప్రభుత్వానికి లేదు -

**- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**



**తిరుపతి రెవెన్యూ,మేజర్‌న్యూస్:** తిరుపతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పద్మావతి పురంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దుర్ఘటన పదిమంది చనిపోవడం తీవ్రంగా కలిచి వేస్తోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు చేయాలనే ఇంగిత జ్ఞానం ప్రభుత్వానికి లేదు. వెంకటేశ్వర స్వామి భక్తులకు ఈ రకంగా బాధ కలిగించేటు వంటి సంఘటన పునరావృతం అవ్వటం అన్నది, గతంలో తిరుమల వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన దుర్ఘటనలో ఆరు మంది చనిపోవడం చాలా బాధ కలిగించే విషయం. వారి కుటుంబ సభ్యులకు బరువైన హృదయంతో ప్రగాఢ సానుభూతి నీ తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యుల పట్ల బాధ వర్ణనాతీతం. ఈరోజు కాశీబుగ్గలో పండగల రోజున భక్తులు పెద్ద ఎత్తున వస్తారని తెలిసిన ప్రభుత్వం హిందూ ధర్మానికి హైందవానికి పెద్ద పీట వేస్తున్నామని మాటలు చెబుతున్నారే తప్ప ఎక్కడ ఏ రకంగా శ్రద్ధ వహించారనీ బాధ్యత పూర్తిగా విస్మరించారని తెలియజేశారు.

## ఒడిశా పీఠాన్ని సందర్శించిన కేంద్రమంత్రి సతీమణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి వర్సిటీలోని శ్రీజగన్నాథ ఆలయంతో పాటు ఒడిశా పీఠాన్ని కేంద్ర విద్యాశాఖా మంత్రి డాక్టర్ ధర్మేంద్ర ప్రధాన్ సతీమణి మృదుల ఠాకూర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్, అధికారులు ఘన స్వాగతం పలికి వర్సిటీలోని పలు ఆలయాలన విశిష్టతను వివరించారు. విశ్వవిద్యాలయంలో సంస్కృతంతో పాటు ఇతర భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్న విధానాన్ని, జగన్నాథ సాహిత్యం జరుగుతున్న పరిశోధనలును విసి తెలియజేశారు. ఒడిశా చైర్ చేపట్టిన కార్యక్రమాలకు ఆమె ప్రశంసించారు. శ్రీజగన్నాథ సంప్రదాయాలపై ప్రచురణలు ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిశా చైర్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్, డీన్ రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ రమేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ దోళగుట్ట గిరిజన వాడ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్, నడుమురు సర్పంచ్ జెకే సంతోష్, స్థానిక నాయకులు చెక్కునత్తం మణి,పార్టీ అధ్యక్షులు బీరప్ప, రాము,బాలు, వెంకటాచలం, విఆర్ఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కుప్పం మండల పరిధిలోని కృష్ణదాసనపల్లి పంచాయతీకీ చెందిన మటార్లపల్లి, వరమనూరు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఐ.టీడీపి ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి బాలాజీ, వి ఆర్ ఓ మదన్‌లు పంపిణీ చేశారు.

## అవినీతి నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ సమగ్రత దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు సబ్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు రంగం లో పనిచేసేవారు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిజాయితీతోను పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థుల చేత అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు అవుతామని పౌరుల సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య వి భాగం ప్రధాన కార్యదర్శి గిరి నాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు రూరల్ మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పూల మాల, శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు రఘు, మాజీ మండల అధ్యక్షుడు శశికర్ బాబు, మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాజా, కుమార్, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంద స్వామి, గోవిందరాజులు, రమేష్, నాగరాజ్, ఉదయ్, ప్రసాద్, కుప్పయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం కోటీ సంతకాలతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనల మేరకు, నాయుడుపేట పట్టణంలోని 01వ వార్డు తుమ్మూరు , 02వ వార్డు భరత్ నగర్, ప్రాంతాల్లో వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఈ ఉద్యమం అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ పట్టణ ఇంచార్జ్ మద్దాలి సోమశేఖర్ రెడ్డి, నాయుడుపేట టౌన్ ప్రెసిడెంట్ కలికి మాధవ్ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక , చదలవాడ కుమార్, కటకం జయరామయ్య ,లక్ష్మిప్రసన్న కుమార్ , బైన మల్లికార్జున రెడ్డి,రత్న శ్రీ ,పేట చంద్ర రెడ్డి,1,2 వార్డుల కౌన్సిలర్లు పాలేటి నాగార్జున,వీరయ్య, అనపల్లి లక్ష్మయ్య సోషల్ కౌన్సిలర్లు వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ 5 కోట్లతో క్రీడా మైదానం: ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ 5 కోట్ల రూపాయలతో నిధులు వెచ్చించి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ తెలిపారు. శనివారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ఎంఎస్ నిధులతో 55 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి నిర్మించిన తరగతి గదులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెదురుకుప్పం పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణించారని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో నిర్మించిన భవనాలు అందంగా ఉన్నాయని, వీటికనుగుణంగా విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సుమారు 500 మంది విద్యార్థులు ఉండే పాఠశాలలో 200 మంది విద్యార్థులు సైతం లేకపోవడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తోందని, దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఏకాగ్రతతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**- 37వ డివి జన్ ఇంచార్జ్ షణ్ముగం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచనలతో లబ్ధిదారులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతోందని 37వ డివి జన్ ఇంచార్జ్ షణ్ముగం తెలిపారు. నగరం లోని స్థానిక 37వ డివిజన్లో వృద్ధులకు వికలాంగు లకు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింక్షన్ ను శనివారం భారతీయ జనతా పార్టీ 37వ డివి జన్ ఇంచార్జ్, చిత్తూరు సెంట్రల్ మండల అధ్య క్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన నాటి నుంచి ప్రతి నెల 1 వ తేది నే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తోందని, ఒకటవ తేది ప్రభుత్వ సెలవు రోజు, లేక ఆదివారం వస్తే ముందు రోజే లబ్దిదారులకు పెన్షన్ అందజేయడం జరుగుతోందని తెలిపారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను, మంచి నీటి ట్యాంకుల క్లీనింగు క్లోరినేషన్, రక్షిత మంచినీటి సరఫరా గురించి మండల స్థాయి అధికారుల బృందం శనివారం నిడిగుంట, ముదరంపల్లి, అప్పినపల్లి, శంకర్రాయలపేట, పెద్ద వెలగటూరు, రాజుపల్లి, మాదనపల్లి గ్రామపంచాయతీలలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మంచినీటి నాణ్యత పరీక్షలను నిర్వహించారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని మంచినీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వర్షాల వల్ల చెరువుల్లో నీటి వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మాదనపల్లి పంచాయతీ చీమనపల్లి గ్రామంలో తాగునీటి ట్యాంకును డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హేమలత పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళ రైతుల అభివృద్ధి "ప్రభుత్వ లక్ష్యం"



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మండల మహిళా సమాఖ్య నందు శనివారం మహిళా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రామచంద్రపురం మండలం నందు ప్రభుత్వ సహకారంతో (ఎఫ్‌పిఓ) ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఎఫ్‌పిఓ ఏర్పాటు చేయడం వల్ల రైతులే గిట్టుబాటు ధర నిర్ణయించుకోవచ్చు, రైతులు పండించే పంటలు, కాయగూరలకు మార్కెటింగ్ కల్పించుకోవచ్చు, రైతులకు కావాల్సిన యాంత్రికరణ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు, రైతులకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణలు పొంది తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగుచేసి అధిక దిగుబడులు గణనీయంగా పెరుగుతోంది, దళారీ వ్యవస్థను అరికట్టవచ్చును. ప్రభుత్వం కల్పించిన ఎఫ్‌పిఓ నందు మండలంలో ఉన్న మహిళా రైతులు ( ఎఫ్‌పిజి) వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేసుకొని ఎఫ్‌పిఓతో రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం గురుమూర్తి, ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు లక్ష్మి,మహిళా రైతులు, సిసిలు పార్వతమ్మ, సుధాకర్ అరుణ అకౌంటెంట్ స్వర్ణలత హాజరైనారు.

## గీతం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భవానినగర్‌లోని గీతం జూనియర్ కళాశాలలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో బెంగళూరు చెందిన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు ప్రాంగణ ఎంపికల్లో ఏడు మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందజే ఉద్యోగాలు పొందిన వారిని అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ప్రాంగణ ఎంపికలను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఏపీ కర్ణాటక రాష్ట్రాల అవతరణ దినోత్సవం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కన్నడ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో అద్భుతంగా తెలుగు కవులు, రాజులు కన్నడ రాణీమణుల వేషధారణలతో వచ్చి నాటికలు, నాట్యాలతో రెండు రాష్ట్రాల గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ ఆజాద్ హుస్సేన్ ఆంధ్ర రాష్ట్రం ఎవరి కృషి ఫలితంగా ఏర్పడింది అదేవిధంగా మన రాష్ట్రానికి ఉన్నటువంటి ప్రత్యేకతలు, కర్ణాటక రాష్ట్రం గొప్పదనాన్ని చరిత్రను విద్యార్థులకు తన ఉపన్యాసం ద్వారా తెలియజేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటగా ఏర్పడిందని దానికి కృషి చేసినటువంటి ఎందరో నాయకుల గురించి ప్రత్యేకంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలలి ను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి ఉపన్యాసాల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ ఉపాధ్యాయులు కె.ప్రతాప్, కె.విశ్వనాథ్, కె.సంతోష్ కన్నడ శాఖ ఉపాధ్యాయులు ఆర్.సత్యనారాయణ, వి.సుధ ఎంతో చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యాలయ సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

# శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు - జేఈఓ

## వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పండుగ వాతావరణం తరహాలో ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జేఈఓ వీ.వీరబ్రహ్మం అధికారులకు సూచించారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి ఉన్నతాధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. జేఈఓ మాట్లాడుతూ భక్తుల రద్దీని ముందస్తుగా అంచనావేసుకుని అందుకుతగ్గట్లు వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శాఖలవారీగా అనుమతులు పెండింగ్‌లో ఉంటే వెంటనే అప్రోవల్ తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. అమ్మవారి గరుడ వాహన సేవ, గజ వాహన సేవ, పంచమి తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని, భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు, క్యూ లైన్లు, సెక్యూరిటీ, పద్మసరోవరంకు ప్రవేశం, నిష్క్రమణ, మెడికల్, పారిశుద్ధ్యం పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తిరుమలలో విద్యుద్దీపాలంకారాలు, ఫలపుష్ప ప్రదర్శన ఏవిధముగాన్కైతే భక్తులను ఆకట్టుకున్నాయో అదేరీతిలో తిరుచానూరులో ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్, గార్డెన్ విభాగాధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుచానూరు పరిసర ప్రాంతాలు పారిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 16 అంకురార్పణ నుండి పంచమి తీర్థం వరకు అధికారులు రాజీపడకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చలువ పందిళ్లు, రంగోళీలు, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాల ప్రదర్శనలు ఉండాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదాలు అందించేలా నవజీవన్, తోళప్ప గార్డెన్స్, పూడీ, హైస్కూల్ ప్రాంతాలలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమి తీర్థం రోజున అలిపిరి నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపులో భక్తులకు ముందస్తుగా సమాచారం తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని, భక్తులకు తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన శ్రీవారి సేవకులను సమీకరించుకోవాలన్నారు. ఎస్వీబీసీ ద్వారా బ్రహ్మోత్సవాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలను అందించాలన్నారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు.

**బ్రహ్మోత్సవాల వాహన సేవల వివరాలు...** 11న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు 17న ధ్వజారోహణం (ధనుర్ లగ్నం) చిన్నశేషవాహనం, 18న పెద్దశేషవాహనం, హంసవాహనం, ముత్యపుపందిరి వాహనం, సింహవాహనం, 20న గురువారం కల్పవృక్ష వాహనం, హనుమంత వాహనం, 21న పల్లకీ ఉత్సవం, గజవాహనం, 22న సర్వభూపాలవాహనం, స్వర్ణరథం, గరుడవాహనం, 23న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 24న రథోత్సవం, అశ్వవాహనం, 25న పంచమీతీర్థం ధ్వజావరోహణం. 26న పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ, ఎఫ్ఎఅండ్ సీఏఓ ఓ.బాలాజీ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఐటి జీఎం డి.పణికుమార్ నాయుడు పలువురు డిప్యూటీ ఈవోలు, అర్చకులు బాబు స్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఇస్రో ఛైర్మన్ నారాయణకు, రాకెట్ నమూనాకు, ఇస్రో శాస్త్రవేత్తలకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ ఆదివారం సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. అత్యంత బరువైన బాహుబలి రాకెట్ కమ్యూనికేషన్ శాటిలైట్‌గా భారత నౌకాదళం కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేశామని తెలిపారు. శ్రీహరికోట నుంచి ఎల్వీఎం3 రాకెట్ ద్వారా నింగిలోకి దూసుకెళ్లనుందని ఇస్రో చైర్మన్ తెలిపారు.

# బంగారు తిరుచ్చిపై ఊరేగిన కల్యాణ వెంకన్న

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యసేవల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకట్ల కైంకర్యాలు



నిర్వహించారు. అనంతరం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవర్లను కల్యాణ మండపంలో వేంచేపు చేసి, ఆగమ శాస్త్రోక్తంగా ఉత్సవర్లకు కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో స్వామిఅమ్మవార్ల ఉత్సవర్లకు ఊంజల్ సేవ కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవర్లను విశేషంగా అలంకరించి, తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి తిరుచ్చి వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి కర్పూర నిరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రాజ్ కుమార్, రమేష్ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారధి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ కళాశాలల క్రీడలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో అంతర్ కళాశాలల పురుషుల క్రీడలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను వీసీ నర్సింగరావు లాంఛనంగా ప్రారంభించారు. వర్సిటీ పరిధిలోని సుమారు 22 కళాశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. పురుషుల హ్యాండ్ బాల్, వాలీబాల్, ఖోఖోతో పాటు పలు విభాగాలలో క్రీడాకారులు పోటీపడ్డారు. వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్లో పలు కళాశాలలకు చెందిన క్రీడాకారులు, కోచ్లు పాల్గొన్నారు.



# చెంగాళ్ళమ్మ పరమేశ్వరీని దర్శించు కున్న ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరపేట పట్టణ ప్రాంతంలోని కాళంగినది తీరాన కొలువు తీరి భక్తులకు కోరినకోర్కెలు తీర్చే చెంగాళ్ళమ్మ పరమేశ్వరి ఆలయానికి శనివారం సాయంత్రం ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకునేందుకు విచ్చేశారు. వీరికి ఆలయ సహాయ కమీష్నర్ ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి వేదపండుతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. నేడు 5:26 గంటలకు జరిగే ఎల్వి ఎం03- ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. శ్రీహరి కోట నుండి ప్రయోగించే రాకెట్ ప్రయోగాలకు ముందు రోజు అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వీరితో పాటు గణపతి భాయ్, షార్ డైరెక్టర్ పద్మకుమార్, ఇస్రో శాస్త్రవేత్తలు, మేనేజింగ్ డైరెక్టర్ గోఫి క్రిష్ణ, సూళ్లూరుపేట ఏ యంసి చైర్మెన్ ఆకుతోట రమేష్ పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



తిరుపతి మేజర్‌న్యూస్: స్థానిక రాముల వారి గుడి దక్షిణ మాడ వీధి ఎదురుగా ఉన్న కొంకా వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహి బాబ్జి మరియు వి జగన్నాథం లు మాట్లాడుతూ ప్రతి శనివారం శ్రీవారి పాదాల చెంతన అన్నదానం చేయడం శ్రీవారికి సేవ చేసినంత భాగ్యం కలుగుతుందని నమ్మకంతో ప్రతి శనివారం తిరుపతిలోని పలుచోట్లలో అన్నదాన కార్యక్రమంలు నిర్వహిస్తూఉండడం తిరుపతి వాసులు చేసుకున్న పుణ్యం అలాగే ప్రతి శనివారం భక్తులకు అన్న ప్రసాదాలను అందించడం స్వామివారి అనుగ్రహం అని అన్నారు. ఆలయ నిర్వాహకులు అన్నదాతలు భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ భోజనాలు పెట్టడం జరుగుతున్నది అలాగే అందరూ ప్రతి శనివారం స్థానికులందరూ గోవింద నామాలతో కనిపిస్తూ భక్తితో గోవిందా గోవిందా గో...విందా అంటూస్మరిస్తూ అందరిలోనూ భక్తి భావం కలగ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వారాహి డెవలపర్ స్ %ఢ% విల్లాస్ మరియు రిసార్టస్ వారాహి బాబ్జి, తన కుటుంబ సభ్యులు టిడిపి బీసీ నాయకులు వి జగన్నాథం తన మిత్రబృందం జయపాల్ ఎమ్. బాబు వెంకటరమణారెడ్డి మణికంఠ యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంసి చైర్మన్ రాజన్న కు, డైరెక్టర్‌లకు సత్కారం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కె. రాజన్న(ఆలకుప్పం) డైరెక్టర్ శంకరప్పలను శనివారం మధ్యాహ్నం చైర్మన్ స్వగ్రామమైన ఆలకుప్పంలో వాల్మీకి సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. చైర్మన్, డైరెక్టర్ లను గజమాల, శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నేతలు మాట్లాడుతూ.... ఇదే విధంగా జిల్లాలో కూడా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు వాల్మీకులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాల్మీకులు ఎప్పుడు కూడా టిడిపికి పట్టుకొమ్మలాంటివారు అని అన్నారు.పలమనేరు మార్కెట్ కమిటీకి మొట్టమొదటిసారిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కె. రాజన్నను చైర్మన్ గా,శంకరప్పను డైరెక్టర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా పలమనేరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర నాయకులు పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్, మాజీ సర్పంచ్ జి. శ్రీనివాసులు, మామడుగు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు బాలకృష్ణ,గంగవరం బాలాజీ, రొంట కుంట్ల నరసింహులు,చిన్నూరు అశోక్, మునస్వామి,టి.బైరప్ప లు పాల్గొన్నారు.

## 97.04% ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలో ఎన్టీఆర్ సామూహిక భరోసా పింఛన్లు 97.04% పంపిణీ చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో విద్యావతి మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు పింఛన్లు పంపిణీ చేశామని వారు తెలిపారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేయడం జరుగు తుందని. కృష్ణాపురం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ పింఛన్ పంపిణీ చేశారు, రాష్ట్ర రైతు కార్యనిర్వగ కార్యదర్శి జనార్దన్ రాజు, మురళీకృష్ణ,ముస్లిం మైనార్టీ నాయకులు మరియు బీసీ సెల్ నాయకులు రవి యాదవ్ పట్టణ అధ్యక్షులు జగన్నాథం, టిఎన్ టియుసి ఉపాధ్యక్షులు సుమన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కరుణాకర్, సింగిల్ విండో డైరెక్టర్ చంగల్ రాయులు , ఆర్కే వీబిపేట పంచాయతీలో అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తిరుమల నాథ్, వాసుదేవ రెడ్డి, రవికుమార్, పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరాజు, రాజా, రాజా, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టూడెంట్ ఇండెక్షన్ ప్రోగ్రాం



**పలమనేరు మేజర్ న్యూస్:** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్టూడెంట్ ఇండెక్షన్ ప్రోగ్రామ్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశులు మాట్లాడుతూ.... ఏకాగ్రతతో మనము ఏ పనిని మొదలుపెట్టిన మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులకు తెలిపారు. గౌతమ బుద్ధుడు, స్వామి వివేకానంద, లాంటివారు చరిత్ర పుటల్లో నిలవడానికి కారణం ఏకాగ్రతను జయించడమేనని విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. నాగరత్నం రెడ్డి మాట్లాడుతూ.... డిగ్రీ చదవడం వలన విద్యార్థులకు అనేక సదుపాయాలు మార్గాలు కలవని తెలిపారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి ఎదగడానికి డిగ్రీ కీలకమని తెలిపారు. ప్రపంచంలో ఏఐ (ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్ ) లాంటి టెక్నాలజీ పెరిగిపోవడంతో విద్యార్థులు ముందస్తు జాగ్రత్తగా తెలుగు తోపాటు ఆంగ్ల భాష కూడా నేర్చుకోవడం అవసరమన్నారు. అంతేకాకుండా డిగ్రీ అయినా వెంటనే సివిల్స్ గ్రూప్స్ లాంటి మంచి పరీక్షలు ఉంటాయి. వాటికి అందరూ బాగా సంసిద్ధమై ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, డాక్టర్ బెనజీర్, సమన్వయకర్త డాక్టర్ జయశంకర్, డాక్టర్లు రుక్మిణి, వాసు, రాజేష్,కిరణ్, కాటప్ప, జయరామ్, మాధవి, మునీశ్వరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల పండుగలా పెన్షన్ల పంపిణీ

**- రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్..**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి నెల పండుగలా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు. శనివారం తిరుపతి నగరంలోని 10 11 14 15 13 డివిజన్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల 2,700 కోట్లు, ఏడాదికి 32 వేల కోట్ల పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. మంచానికే పరిమితమైన వారికైతే ప్రతినెల 15000 చొప్పున ఏడాదికి 1.80 లక్షలు ఇస్తున్నామని ఈ లెక్కలన్నీ జగన్మోహన్ రెడ్డికి బ్లూ మీడియాకు కనిపించవా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సికింద్రాబాద్ మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీనే గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తెల్లవారుజామున లబ్ధిదారుల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తూ అంకితభావంతో బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారన్నారు. సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం అంటేనే సంక్షేమం అని అర్థమని చెప్పారు. ఈ ఫంక్షన్లో పంపిణీలు భారతి రజినీకాంత్ నాయుడు ఈతమాకుల హేమంత్ దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి సుబ్రహ్మణ్యం ప్రసాద్ సుబ్బయ్య పాల్గొన్నారు.

## డిప్యుటేషన్ పై డైట్ బోధన పోస్టుల భర్తీకి మూడు రోజులు పొడిగింపు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో గల జిల్లా విద్య శిక్షణా సంస్థ (డైట్)ల లోని ఖాళీలను భర్తీ చేసేందుకు డిప్యూటేషన్ ప్రాతిపదికన నియమించడానికి పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయడమైనది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ యాజమాన్య పాఠశాలలో పనిచేస్తున్నఅర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ లను వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించి, త్రీ మెన్ కమిటీ ద్వారా డైట్ లలో నియమించడానికి నోటిఫికేషన్ జారీ చేయడమైనది . ఈ కమిటీ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, జిల్లా విద్యాశాఖ అధికారి కన్వీనర్‌గా డైట్ ప్రిన్సిపాల్ సభ్యులుగా ఉంటారు. దీనికిగాను 23 -10 -2025 నుండి 29 -10- 2025 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులను ఇప్పటివరకు గూగుల్ ఫారం ద్వారా స్వీకరించగా ఇప్పటినుండి లీప్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకొన వలెను. గతంలో గూగుల్ ఫారం ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసిన వారు కూడా మరలా ఇప్పుడు లీప్ యాప్ ద్వారా సబ్మిట్ చేయవలెను. అలాగే లీప్ యాప్ లోనే అప్లికేషన్ ఫామ్ లింకు కూడా ఉంటుంది. ఆ లింకు ద్వారా అప్లికేషన్ ఫామ్ ను ఫిజికల్ గా డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు పూర్తి చేసి సంబంధిత అధికారిచే కౌంటర్ సైన్ చేయించి మీ జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయంలో సబ్మిట్ చేయవలెను. తర్వాత 30 -10 -2025 నుండి 31 -10 -2025 వరకు అప్లికేషన్ స్క్రూటినీ జరుగుతుంది. స్క్రూటినీ అనంతరం తగు అర్హతలు ఉన్నవారికి 05 -11 -2025 నుండి 08 -11 -2025 వరకు మొత్తం ఆరు సెషన్లలో వ్రాత పరీక్ష నిర్వహించబడుతుంది.

అనంతరం 13- 11- 2025 న ఫలితాలు వెల్లడించ బడతాయి. 14 -11 -2025 నుండి 15 -11 -2025 వరకు త్రీ మెన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది. రాత పరీక్ష మార్కులు మరియు ఇంటర్వ్యూ మార్కులు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఆర్డర్స్ ఇవ్వబడతాయి. 19 -11 -2025 సంబంధిత డైట్ లో డిప్యుటేషన్ అండర్ ఫారిన్ సర్వీస్ పై జాయిన్ కావలసి ఉంటుంది. దీనికిగాను ప్రొసీడింగ్స్ లో గైడ్లెన్స్ మరియు వేకెన్సీ పొజిషన్ ఇవ్వడం జరిగినది. కావున ఆ గైడ్లెన్స్ క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న తరువాత అప్లికేషన్ను సబ్మిట్ చేయవలెను.

## షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ

**-కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యుత్ శాఖ సీఎండీని కోరిన ఎమ్మెల్యే**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** విద్యుత్ షాక్ తో హఠాన్మరణం చెందిన బుచ్చినాయుడు కండ్రిగ మండలం నీర్పకోట షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం పరామర్శించారు.బుచ్చినాయుడు కండ్రిగ విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య శుక్రవారం విధి నిర్వహణలో ఉంటూ కరెంట్ షాక్ తో మరణించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం శ్రీ కాళహస్తి ఏరియా ఆసుపత్రికి చేరుకొని సాంబయ్య భౌతిక కాయానికి త్వరగా పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టారు.అనంతరం సాంబయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.10 వేలు రూపాయలు దహన క్రియల ఖర్చులకు ఆర్థిక సాయం అందించి, విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ టి మాట్లాడి ప్రభుత్వం ద్వారా అన్నీ విధాలుగా ఆదుకుంటామని బరోసా కల్పించారు. సాంబయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్లు వితరణ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నాయనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అధ్యక్షతన బీసీఎన్ ట్రస్ట్ వారి సహకారంతో పాఠశాలకి వాటర్ ప్యూరిఫైయర్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమున్న వస్తువులు అందజేయడం అన్నది దానం చేయడం కాదు అది తనకు ఒక బాధ్యత అని అన్నారు. సమాజం పట్ల ప్రతి విద్యార్థి బాధ్యతగా ఉండాలని ఆయన సూచించారు. లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ వాటర్ తాగడం వలన ఎముకల పటిష్టత కోల్పోతామని తద్వారా శారీరక మానసిక వ్యాధులు వస్తాయని తెలుపుతూ మంచి శుభ్రపరచిన నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. స్కూల్ హెడ్ మిస్ట్రెస్ రెడ్డిమాధవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అవసరాలను తెలుసుకొని వితరణ ఇస్తున్నటువంటి డా.. సునీల్ రాజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ కార్యదర్శి శివ , వైస్ ప్రెసిడెంట్ సెల్వం , క్లబ్ అడ్మిన్ చరణ్ , సభ్యులు జయరాం నాయుడు, ఏకాంబరం, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోదండరామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నవంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. నవంబర్ 05వ తేదీన పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30గంటలకు అష్టోత్తర కలశాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు స్వామివారు పుష్కరిణికి వేంచేపు చేస్తారు. నవంబర్ 10న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11గంటలకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 5.30 గం.లకు స్వామివారు పుష్కరిణికి వేంచేపు చేస్తారు. నవంబర్ 20న ఉదయం 9 గం.లకు అమావాస్య, సహస్ర కలశాభిషేకం, రాత్రి 7గం.లకు హనుమంత వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. నవంబర్ నెలలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో నవంబర్ 02న కైశిక ద్వాదశి ఆస్థానం, నవంబర్ 5న పౌర్ణమి గరుడసేవ, నవంబర్ 14, 21, 28 తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. నవంబర్ 07న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. నవంబర్ 15న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు మాడ వీధులలో విహరిస్తారు. నవంబర్ 26న శ్రావణం నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు మాడ వీధులలో భక్తులను కటాక్షిస్తారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 04 వరకు శ్రీ తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తగ్గువారి



పల్లి గ్రామంలో నివసిస్తున్న సుమతి 30 సంవత్సర ములు వయసు గల అమ్మాయికి రవికుమార్ అను అబ్బాయితో వివాహం జరిగి దాదాపు 5 సంవత్సరములు అవుతుంది, కుటుంబ కలహాలతో సుమతి అనే అమ్మాయి శుక్రవారం రాత్రి వారి ఇంటిలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది అని పోలీసులు తెలిపారు సుమతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు ఎస్ఐ మల్లప్ప నాయుడు పాల్గొన్నారు.

## రూ.20వేలు ఆర్థిక సాయం చేసిన ఏజీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని



దేగలపాలెంలో నివాసం ఉంటున్న ఫ్రిద్వి ఈశ్వరయ్యకు రెక్క ఆడితే గాని , డొక్క ఆడని ఆయనకు ముగ్గురు పిల్లలు అందులో ఇద్దరు వికలాంగులు అయ్యనప్పటికి ఇద్దురు కుమారులను ఇంటర్ చదివించుకొంటూ జీవనంసాగిస్తూ వచ్చారు. అయితే ఆయన అక్టోబర్ 30 కూలి పనులకు శ్రీహరికోటకు పోయి తిరిగి వస్తున్న సమయంలో ఆవు ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఈశ్వరయ్యకు తలకి బలమైన గ్రాయాలు కావడంతో ఈశ్వరయ్య కోమాలోకి వెల్లారు దీంతో. ఆయన భార్య గాయపడిన ఈశ్వరయ్యను తిరుపతిలోని రమాదేవి మల్టి స్పెషాలిటి ఆసుపత్రిలో చేర్పించారు. అతని కుటుంబ పరిస్థితులు అంతంత మాత్రమే కార్పెంటర్‌గా పనిచేసు కొంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు పెట్టుకోలేని స్థితిలో ఉన్న ఆకుటుంబం విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట యఫ్‌యస్‌సియస్. ఛైర్మెన్ ఎజి కిషోర్ శనివారం వారి శివాసానికి వెల్లి తను వంతు సాయంగా రూ.20వేలు అందజేశారు. ఈ కుటుంబం పరిస్థితులు గుర్తించి మానవత్వంతో తనుకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. గాయ పడిన ఈశ్వరయ్యకు, ముగ్గురు సంతానం అందులో ఇద్దరు కుమారులు వికలాంగులు, అయినప్పటికి ఇద్దరు కుమారులు ఇంటర్ చదువు కొంటున్నారు. చదువు అందరికి సమానమే కాని ఆ పిల్లల భవిషత్ దేవుడుకే తెలియాలి.

## ఆర్ అండ్ బి రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని పాత ట్రెజరీ కార్యాలయం వీధిలో ఉన్న ఆర్ అండ్ బి రహదారిని సులూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరిశీలించారు. ఈ రహదారి గుంతల మయంగా మారి అధ్వానంగా తయారయ్యే ఉన్న నేపథ్యంలో రహదారి అభివృద్ధి తాత్కాలిక పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే



విజయశ్రీ ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో కలిసి రహదారిని పరిశీలించారు. ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రహదారి ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో తాత్కాలికంగా మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రెండు కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే పూర్తిస్థాయిలో రహదారిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రపంచ కప్పులో భారత మహిళలదే విజయం

### సెమీఫైనల్‌లో శ్రీచరణి అద్భుత బౌలింగ్ రాష్ట్రానికి గర్వకారణం

### ఇదే స్ఫూర్తితో భారత్ జట్టు రాణించాలి : ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రికెట్ వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌లో మహిళా బీసీసీఐ తమ ప్రత్యర్థి ఆస్ట్రేలియా జట్టుపై ఘనవిజయం సాధించి ఫైనల్స్‌లో భారత్ మహిళా జట్టు ఫైనల్ మ్యాచ్లో ఘన విజయం సాధిస్తుందని ఆంధ్రక్రికెట్ అసోసియేషన్(ఏసిఏ) జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) ఆకాంక్షించారు. మహిళా భారత జట్టు ప్రపంచ కప్ ఫైనల్స్‌లో విజయం సాధించాలని ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అలిపిరి శ్రీవారిపాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. క్రికెట్ విజయ్ మాట్లాడుతూ బీసీసీఐ నిర్వహించిన ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్లలో ఐదు మ్యాచ్‌లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఏ అధ్యక్షులు కేసునేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సాన సతీష్ బాబు ఎంతో కృషి చేశారన్నారు. అందులో మన మహిళా భారత జట్టు ఎక్కువ మ్యాచ్లు విశాఖపట్నంలో ఆడటం నిజంగా గొప్ప విషయం అన్నారు. అందులో భాగంగా విశాఖపట్నంలో ఆడేందుకు వచ్చిన మహిళ క్రికెట్ జట్టుకు రాష్ట్ర మహిళ క్రికెట్ క్రీడాకారులు, వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆదరించి గ్రౌండ్లో వారికి మరింత ఉత్సాహాన్ని అందించడం శుభపరిణామం అన్నారు. భారతదేశ ప్రజల ఆశీర్వాదంతో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌లో 338 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించి భారత మహిళా జట్టు ఫైనల్స్ చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో ఫైనల్ మ్యాచ్లో కూడా భారత మహిళా జట్టు తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత మహిళల జట్టు విజయం రాష్ట్ర మహిళా క్రికెటర్లలో ఎంతో ఉత్సాహాన్ని పెంచిందని, రానున్న రోజులలో ఆంధ్ర రాష్ట్రం నుంచి మరింత మంది మహిళలు భారత జట్టులో తప్పక ఆడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీఫైనల్ మ్యాచ్లో 4.9 ఎకానమీతో కీలకమైన రెండు వికెట్లు సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కడపకు చెందిన శ్రీచరణి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలియజేశారు. అనంతరం జిల్లా క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత మహిళా జట్టు వరల్డ్ కప్ ఫైనల్స్‌లో విజయం సాధిస్తుందని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీ హరిప్రసాద్, మెంబర్లు మార్కండేయులు, సత్య శ్రీనివాస్, దివాకర్, నరసింహ, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, మధు రాయల్, కోచ్ లు చిన్నబాబు, అనిత, చంద్రిక, ఉమెన్స్ క్రికెటర్స్ జ్యోతి, రెడ్డమ్మ, సీనియర్ క్రికెటర్లు కిరణ్, రమణ, కపిల్, వాసుదేవ రెడ్డి, టీఎస్ ప్రసాద్, నవీన్,ఉమాశంకర్, పెద్ద సంఖ్యలో మహిళా క్రికెటర్లు, మెన్స్ క్రికెటర్లు పాల్గొన్నారు.

## భక్తిభావాన్ని పెంచుతున్న నగర సంకీర్తన

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి క్షేత్రంలో అడుగడుగునా భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో



స్థానిక భజన మండలి కళాకారులు శ్రీవారికి ఎంతో ఇష్టమైన శనివారం రోజున నగర సంకీర్తన చేస్తున్నారు. వందమందికి పైగా భజన మండలి కళాకారులు ప్రతి శనివారం ఉదయం ఐదు గంటలకి సాంప్రదాయ వస్త్రాలతో నుదుటిపైన గోవింద నామాలతో స్థానిక గోవిందరాజస్వామి ఆలయం వద్దకు చేరుకుంటున్నారు. అక్కడి నుంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ తిరు వీధులలో నగర సంకీర్తన చేస్తు నగరంలో ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తున్నారు. ఇలా ప్రతి శనివారం ఉదయం తిరుపతి పురవీధులు గోవింద నామాలతో మార్మోగుతున్నాయి. నగర సంకీర్తన అనంతరం గోవిందరాజస్వామి సన్నిధి వీధిలో నగర సంకీర్తన మండలి సభ్యులు మాట్లాడుతూ భక్తి సంకీర్తన ద్వారా దేవునిసన్నిదికి సులభమైన మార్గమని చెప్పారు. గోవింద నామస్మరణ సర్వపపాలను హరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్, వాసుదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మేకల గంగయ్య, మునేంద్ర రెడ్డి, కొండే చెంగారెడ్డి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, మురళి, టి సుబ్రహ్మణ్యం, మధు, పద్మావతి, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర రెడ్డి, కోటి, ముని కృష్ణారెడ్డి, రెడ్డి మల్లారపు, మణికంఠ, వాసు, బాబు, కల్పన, అరుణమ్మ, జయమ్మ, సిద్ధమ్మ, పద్మావతి, విగ్రహాల కళ్యాణి, పార్వతి పాల్గొన్నారు.

## నకిలీ మిలటరీ పట్టాలు సృష్టించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### దళితులకు ప్రజాప్రతి నిధులు, అధికారులు అండగా నిలబడి న్యాయం చేయాలి

### సిపిఐ నాయకులు జనామాల గురవయ్య, సర్దార్ శివ కుమార్ డిమాండ్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:**మండలంలో కందాడు గ్రామంలో కొంతమంది నకిలీ మిలటరీ పట్టాలు సృష్టించి బడుగు బలహీన వర్గాలు చెందిన దళిత, గిరిజనులు సాగులో ఉన్నటి వంటి భూములను కొంతమంది పలుకుబడులతో నకిలీ మిలటరీ పట్టాలు సృష్టించి దళితులను ఏమార్చి వారి భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోవడం సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఐ ఏర్పేడు మండల కార్యదర్శి శివకుమార్ పత్రికా ప్రకటన ద్వారా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1998 సంవత్సరంలో అప్పటి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏర్పేడు మండలంలోని కందాడు గ్రామ లెక్క దాఖలలో ఉన్న భూమిని కొంతమంది దళితులకు ఇవ్వడం జరిగిందన్నారు. పై విషయంపై జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగిందని కలెక్టర్ రెవెన్యూ అధికారులను సమస్య పరిష్కరించాలని కోరినప్పటికీ దళితులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ మిలటరీ పట్టాలు సృష్టించిన వారికి అధికార యంత్రాంగం మద్దతు ఉన్నట్లు తెలుస్తోందని, కీలకంగా ఆ ప్రాంతానికి చెందిన వీఆర్వో దొంగ పట్టాలు సృష్టించిన వారి నుండి ఇప్పటి వరకు సుమారు ఐదు లక్షల రూపాయలకు పైగా వారి నుండి తీసుకున్నట్లుగా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ ఇప్పటికైనా జోక్యం చేసుకొని సాగులో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి వారికి అండగా నిలబడాలని కోరారు. అదేవిధంగా ఏర్పేడు మండలంలో జరుగుతున్న భూ దోపిడి గురించి సమగ్రస్థాయిలో విచారణ చేసి నిరుపేదలయిన దళితులకు న్యాయం చేయాలని కోరారు. నిరుపేదలైన దళితులకు న్యాయం జరగని పక్షాన మండలంలో భూమి బాధితులైన దళితులందరినీ కలుపుకొని సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధం అవుతామని అధికారులకు హెచ్చరిక తెలియజేశారు.

## ఘనంగా మోక్షిత్ ఇవాన్ జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం



సింహపురి డాబా నిర్వాహకులు అన్నలూరు శ్రీకాంత్, మాధురి దంపతులు ముద్దుల తనయుడు శ్రీ మోక్షిత్ ఇవాన్ 5వ జన్మదినం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీమోక్షిత్ ఇవాన్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు మధ్య ఈ వేడుకలు జరిపారు. ఈ బాలునికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మోక్షిత్ ఇవాన్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారందరూ ఆకాక్షించారు. కాగా శ్రీ మోక్షిత్ ఇవాన్ జన్మదినం పురస్కరించుకుని వారి తల్లిదండ్రులైన మాధురి, అన్నలూరు శ్రీకాంత్ పట్టణం ఎన్టీఆర్ నందన వనం పక్కనే గల నిరాశ్రయులు ఆశ్రమంలో అన్నదానం చేశారు. శ్రీకాంత్ స్వస్థలం కావలి. కాగా ఈయన శ్రీకాళహస్తికి వచ్చి సింహపురి డాబా నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అదేవిధంగా డాబాలో ఎంతో నాణ్యమైన ఆహారం అందిస్తూ అందరి అభిమానం చూరగొంటున్నారు.

# మూడేళ్ల లా కోర్స్ ఏర్పాటు చేయాలి : ఎన్ఎల్ఎస్ఎ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయులో మూడు సంవత్సరాల లా కోర్సును ప్రారంభించి పేద విద్యార్థులకు న్యాయ విద్యను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎస్వియూ నూతన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ తాత నర్సింగరావు ను శనివారం ఎన్ఎల్ఎస్ఎ వ్యవస్థాపక అధ్యక్షులు సుందర్ రాజు, లా విద్యార్థులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విసి తాత నర్సింగరావు ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి విద్యార్థి సంఘాలుగా పూర్తి సహకారం అందిస్తామని సుందర రాజు తెలిపారు. ఎల్ఎల్ఎం కోర్సులో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా, క్రిమినల్ లా, కార్పొరేట్ లా, కంపెనీ లా వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి న్యాయవిద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇలాంటి కోర్సులు ప్రారంభించడం ద్వారా అనేక మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు కలుగుతాయని, అలాగే పిహెచ్‌డీ పూర్తిచేసిన వారికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విసి తాత నర్సింగరావు సాను కూలంగా స్పందిస్తూ విద్యార్థి సంఘాల సహకారం ఎల్లప్పుడూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమని, భవిష్యత్తులో ప్రభుత్వ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎల్ఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి మోహన్, జిల్లా నాయకులు యోగేశ్వర్, రవితేజ, డానియల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎక్స్ మిలిటరీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలపై భారీ వృక్షం కొమ్మ విరిగి పడింది. శుక్రవారం సాయంత్రం మూడున్నర గంటల ప్రాంతంలో స్కూలు ప్రాంగణంలోని భారీ వృక్షం రావి చెట్టు కొమ్మ విరిగి పాఠశాల భవనంపై పడింది. ఆ సమయంలో విద్యార్థులు తరగతి గదుల్లోనే ఉన్నారు. భారీ శబ్దంతో చెట్టుకొమ్మ విరిగి పాఠశాలపై పడడంతో విద్యార్థులు పరుగులు తీశారు. రావి చెట్టు నుంచి పెద్ద కొమ్మ భవనంపై పడే క్రమంలో పాడుబడ్డ ప్రహరీ గోడ అడ్డుగా నిలిచింది. దీంతో కొమ్మ విరిగిపడే క్రమంలో దాని తీవ్రత ప్రహరీ గోడ పై పడటంతో పాఠశాల భవనం ప్రమాదం నుంచి తప్పించుకుంది. లేనిపక్షంలో పాఠశాల పాత భవనం కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు భావించారు. వెంటనే చేరుకున్న టీచర్లు విద్యార్థులను తరగతి గదుల నుంచి బయటకు పంపించారు. విద్యార్థులకు ప్రమాదం తప్పడంతో టీచర్లు అధికారులు ఊపిరిపించుకున్నారు. హెడ్ మాస్టర్ సమాచారాన్ని విద్యాశాఖ తోపాటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు చేరవేశారు. కార్పొరేషన్ ఆర్టికల్చర్ అధికారి సిబ్బందితో వెళ్లి చెట్టుకొమ్మను తొలగించారు.

## వికృతి మాల చేపల చెరువు వేలంపాట

**ఏర్పేడు మేజర్ న్యూస్,** ఏర్పేడు మండలం వికృతమాల చెరువులో చేపలు వదులుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వోపీఆర్డీ రమణ కుమార్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వికృతమాల చెరువు హెచ్చు పాటదారుడు - కాకి జయ ప్రకాష్ - 3,10,000 పోలేగుంట చెరువు హెచ్చు పాటదారుడు -జి.జయరామయ్య 35,000 లు వేలం పాటలో దక్కించుకున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన టిడిపినేత కట్టావెంకటరమణారెడ్డి



**నాయుడుపేట, మేజర్ న్యూస్** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ టిడిపి నేత కట్టా వెంకట రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. అలాగే నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ను సన్మానించారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫంక్షలనుఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే నాయుడుపేట పిఎసిఎస్ గోదాంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ లకు తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తండ్రికి తగ్గ తనయగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. మొంథా తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలోని తీర ప్రాంతంలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ స్కూల్ గేమ్స్ పోటీలకు శుభారంభం





**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సహకారంతో, తిరుపతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ లాన్ టెన్నిస్14, 17 , 19) పోటీలు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు గారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా స్కూల్ గేమ్స్ పోటీలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడాకారుల ప్రోత్సాహార్థం జిల్లా వారీగా యూనిఫారాలు, జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ముందస్తుగా టి ఏ, డి ఏ మంజూరు చేయడం వంటి చారిత్రాత్మక చర్యలు చేపట్టడం గర్వకారణం అన్నారు. అదనంగా రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీల్లో ప్రముఖ క్రీడలు ఆధారంగా క్రీడా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం క్రీడా ప్రోత్సాహానికి కొత్త దిశ చూపిందని తెలిపారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు రవి నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ ఏఎంసీ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ , టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ , ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, కాసారం రమేష్ ,రవీంద్రనాథ్ రెడ్డి , కూటమి నాయకులు తిరుపతి స్కూల్ గేమ్స్ సెక్రటరీ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

## శివుని సేవలో రాజస్థాన్ మంత్రి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** రాజస్థాన్ స్టేట్ మినిస్టర్ ఫర్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కృష్ణ కుమార్ విష్ణోయ్ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద మంత్రికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక రాహు కేతు పూజలు చేయించుకున్న మంత్రి అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపం వద్ద ఆయనకు స్వామి, అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీ ఆర్వోలు రవి, శేఖర్ పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ ఆంధ్రప్రదేశ్ యూత్ వింగ్ సెక్రటరీగా బుల్లెట్ జయ శ్యామ్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ పార్టీ యూత్ జనరల్ సెక్రటరీగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు జయ శ్యామ్ నియమితులయ్యారు. సందర్భంగా బుల్లెట్ జయ శ్యామ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**తడ మేజర్ న్యూస్:** తడ మండలం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ మండల ఎంపీడీవో శేఖర్ నాయక్ పర్యవేక్షణలో వేగవంతంగా సాగింది తడ మండలం అండగుండాల పంచాయతీలో టిడిపి నాయకులు పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డి శనివారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అదేవిధంగా చర్యలు తీసుకుంటామని పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డి, లబ్ధిదారులకు తెలియజేశారు.

## ముక్కంటి సేవలో ఇస్రో చైర్మన్ నారాయణన్



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** ఇస్రో చైర్మన్ నారాయణన్ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం శ్రీహరికోట నుంచి ఉపగ్రహ ప్రయోగం ఉన్న నేపథ్యంలో ఇస్రో సిబ్బందితో కలిసి ఆయన స్వామివారి దర్శనానికి విచ్చేశారు. సమాచారం అందుకున్న ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు గుర్రప్ప శెట్టి, ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఏపీఆర్ఓ రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌కు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఏపీ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య విజయభాస్కరరావును బీసీ విద్యార్థి విభాగం నేతలు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యా పరిపాలనలో అనుభవం కలిగిన మంచి వ్యక్తి ప్రొఫెసర్ విజయభాస్కర రావు ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా నియమితులు కావడం శుభ పరిణామం అని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు శ్రీవారి ఆశీస్సులుతో పొందాలని ఆకాంక్షించారు.

